Series : HF1EG

SET – 4

రోల్ నం.

Roll No.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |

| ప్రశ్నా పత్రం కోడ్ Q.P. Code | 57 |
|---|---|

परीक्षार्थी प्रश्न-पत्र कोड को उत्तर-पुस्तिका के मुख-पृष्ठ पर अवश्य लिखें ।
Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు – తెలంగాణ

# TELUGU - TELANGANA

సమయం : *3* గంటలు
*Time allowed : **3** hours*

మొత్తం మార్కులు : *80*
*Maximum Marks : **80***

- ఈ ప్రశ్నపత్రమ్ లో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- **18** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్న పత్రం కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- ***సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నా పత్రంలో యథాస్థానంలోని వరుస సంఖ్యను రాయండి.***
- ఈ ప్రశ్న పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్న పత్రం ఉదయం నికు 10.15 యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్న పత్రాన్ని చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.

- Please check that this question paper contains **15** printed pages.
- Please check that this question paper contains **18** questions.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- **Please write down the serial number of the question in the answer-book at the given place before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period.

~

## General Instructions :

1. Question paper is divided in **4** Sections.
2. It has **18** questions.
3. Section – A has **1** question from **1** to **1**.
4. Section – B has **2** question from **2** to **3**.
5. Section – C has **9** question from **4** to **12**.
6. Section – D has **6** question from **13** to **18**.
7. Attempt questions as per specific instructions.
8. Write Question No. in answer book before attempting it.

**సాధారణ సూచనలు :**

1. **ప్రశ్నపత్రంలో 4 విభాగాలున్నాయి.**
2. **ఇందులో 18 ప్రశ్నలున్నాయి.**
3. **విభాగం – A లో 1 నుండి 1** వరకు మొత్తం **1** ప్రశ్నలున్నాయి.
4. **విభాగం – B లో 2 నుండి 3** వరకు మొత్తం **2** ప్రశ్నలున్నాయి.
5. **విభాగం – C లో 4 నుండి 12** వరకు మొత్తం **9** ప్రశ్నలున్నాయి.
6. **విభాగం – D లో 13 నుండి 18** వరకు మొత్తం **6** ప్రశ్నలున్నాయి.
7. **ప్రశ్నలను నిర్దేశిత సూచలను అనుసరించి రాయండి.**
8. **జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.**

### విభాగం – 'ఎ'

1. (A) క్రింది **గద్యాంశాలలో ఒక దానిని** ఎన్నుకొని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి.

**5 × 2 = 10**

స్వాభిమానం సభ్యలక్షణం, దురభిమానం ధూర్త లక్షణం, నిరభిమానం నిర్వీర్య లక్షణం. అప్పుడెప్పుడో డాక్టర్ సి. నారాయణరెడ్డి అన్న మాటలు ఇవి. నా భాష, నా సంస్కృతి, నా కళలు, నా చారిత్రక వారసత్వం గొప్పది అనుకోవడం స్వాభిమానం. అది ఉత్తమ లక్షణం. మరి నావే గొప్పవి అనుకోవడం శృతిమించి ఏర్పడే దురభిమానం. అలా భావించేది చెడ్డవారు మాత్రమే. ఆ మనకెందుకులే ! అంటూ ఆసక్తి లేకుండా ఉండడం, నీరసమైన మాటలు పలకడం ఏ అభిమానం లేని వాడి లక్షణం. అది చేతగానితనం మాత్రమే. ఆంగ్ల పాలన నుంచి మన దేశాన్ని విముక్తం చేయాలని మనం జరిపిన స్వాతంత్ర్య సంగ్రామం స్వాభిమాన సంకేతమే.

ఆ తర్వాత పరిపాలన నుంచి మనం విముక్తులమయ్యామే గాని, ఆలోచనల్లో ఇంకా పరాధీనులుగానే ఉన్నాం. ఆంగ్లభాష, ఆ పాశ్చాత్య సంస్కృతి మన మెదడ్ల పొరలలో ఇంకా పేరుకొనే ఉన్నాయి. ఇది భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు వర్తించే సత్యమైన మాట. తెలుగు భాష అత్యంత సంపన్నమైన భాష. ఇటీవల 2008 సంవత్సరాని కంటే ముందుగానే పాశ్చాత్య విజ్ఞాన వేత్త ప్రొఫెసర్ హాల్డెన్ ఏ సాంకేతిక వైజ్ఞానిక అర్థాన్ని అయినా సమర్థంగా చెప్పే పద సంపద తెలుగు భాషకు ఉన్నదని గుర్తించి చెప్పారు.

ఇద్దరు సగటు తెలుగువారు కలుసుకుంటే సంభాషణల్లో దొర్లేవి ఇంగ్లీష్ మాటలే. ఇలా అనడం ఇంగ్లీష్‌కు నిరసన తెలపడం కాదు. మాతృభాష అవసరాన్ని గుర్తించడం. ఏ భాషా పదాన్ని అయినా తనలో జీర్ణించుకునే శక్తి తెలుగు భాషకు ఉంది. ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ పదాలనే కాదు అల్మారి, ఇస్త్రీ లాంటి పోర్చుగీసు పదాలను కూడా తెలుగు భాష తనలో కలుపుకుంది.

దక్షిణాఫ్రికా స్వతంత్ర దేశంగా రూపొందిన తర్వాత ఆ దేశం మంత్రి మండలిలో "జులూ" అనే ఆటవిక తెగకు చెందిన ప్రతినిధులు ఉన్నారు. జులూ తెగకు భాష లేదు, యాస తప్ప. ఆ యాస భాషను, ఆటవిక సంస్కృతిని పరిరక్షించుకోవడానికి జులూ నాయకులు ఉద్యమాలు నడిపారు. అదీ ! స్వాభిమానం అంటే. ఒక యాస కోసం, అభివృద్ధి చెందని ఒక సంస్కృతి కోసం ఆ తెగవారు ప్రదర్శనలు జరిపారంటే ఆ సంఘటనల ద్వారా మన నాగరీకులు నేర్చుకోవాల్సింది చాలా ఉంది.

**ప్రశ్నలు :**

(i) సాంకేతిక అర్థాన్ని అయినా చెప్పే పద సంపద తెలుగుకు ఉన్నదని అన్నది ఎవరు ?

(A) హాల్డెన్ (B) జులూ ప్రతినిధులు

(C) సి. నారాయణరెడ్డి (D) ఎవరూ కాదు

(ii) మనకెందుకులే ! అనుకొని నీరసంగా మాట్లాడటం ఎవరి లక్షణం ?

(A) జులూ లక్షణం (B) ధూర్త లక్షణం

(C) అభిమానం లేనివాడి లక్షణం (D) దక్షిణాఫ్రికా లక్షణం

(iii) ఆల్మారి, ఇస్త్రీ మొదలైనవి ఏ భాషా పదాలు

(A) తెలుగు (B) ఇంగ్లీష్

(C) పోర్చుగీసు (D) హిందీ

(iv) "జులూ" తెగ ఏ దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఏర్పడింది ?

(A) భారత దేశం (B) ఫ్రాన్స్

(C) జర్మనీ (D) దక్షిణాఫ్రికా

(v) ఏ సాంకేతిక వైజ్ఞానిక అర్థాన్ని అయినా సమర్థంగా చెప్పే పద సంపద కలిగిన భాష ?

(A) ఇంగ్లీష్ (B) హిందీ

(C) ఉర్దూ (D) తెలుగు

**లేదా (OR)**

(B) "తెలంగాణ" గురించి ఉన్న మొట్టమొదటి శాసనం క్రీస్తు శకం 1417 వ సంవత్సరం లోనిది. దీనిని మెదక్ జిల్లా, రామచంద్రాపురం, తెల్లాపూర్ గ్రామంలో రాష్ట్ర పురావస్తు శాఖ శాసన పర్యవేక్షణ వారు కనుగొన్నారు. ఈ శాసనంలో "తెలంగాణ పురం" అనే పట్టణంలోని విశ్వకర్మలకు చెందిన కొండమీది మల్లోజు అనే వ్యక్తి మనుమలు ఒక దిగుడు బావిని తవ్వించారనీ, దానికి ఉత్తరాన మామిడి తోటను పెంచి ఏతాం ద్వారా నీటి సరఫరా చేశారనే వివరాలు ఉన్నాయి.

1510 వ సంవత్సరంలో వెలిచెర్ల శాసనంలో ప్రతాపరుద్ర గణపతి అనేక తెలంగాణ దుర్గాలను గెలిచినట్టు ఉన్నది. తమిళనాడులో ఉన్న తిరువన్నామలై శాసనంలో "దెలంగాణ్య" మని శ్రీకృష్ణదేవరాయలు తెలంగాణ గురించి రాయించాడు. 15వ శతాబ్దపు చివరి భాగంలో వెన్నెలకంటి సూరన కవి రాసిన విష్ణు పురాణం అవతారికలో తెలంగాణ ప్రస్తావన ఉన్నది.

తెలంగాణ అన్నమాట కనీసం 1400 సంవత్సరం నాటికి స్థిరపడి ఉన్నా, తెలంగాణ అన్న పేరు పడిన భూభాగాలకు చరిత్ర ఎప్పటినుంచో ఉన్నది. ఆదిరాజు వీరభద్రరావు "తెలంగాణ భూభాగము అత్యంత ప్రాచీన కాలము నుండి తెలుగు వారికి స్థావరమై ఉంది. శాతవాహనులు, చాళుక్యులు, కాకతీయులు ఈ ప్రాంతంలో విజృంభించి ఎంతో గొప్పగా తమ పరిపాలన కొనసాగించారు. ఎన్నో గొప్ప విశేషాలతో ఈ హైదరాబాదు రాజ్యము పునీతమై ఉన్నది", అని వారి మాటల్లో చెప్పడం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రతిభ ఎంత కీర్తి గడించినదో చెప్పవచ్చు.

**ప్రశ్నలు :**

(i) తెలంగాణలో అనేక దుర్గాలను గెలిచిన రాజు ఎవరు ?

(A) ప్రతాపరుద్ర గణపతి (B) కృష్ణదేవరాయలు

(C) సూరన (D) వీరభద్రరావు

(ii) విష్ణు పురాణం రాసిన కవి ఎవరు ?

(A) ఆదిరాజు వీరభద్రరావు (B) వెన్నెలకంటి సూరన

(C) మల్లోజు (D) శ్రీకృష్ణదేవరాయలు

(iii) 1510వ సంవత్సరంలో బహిర్గతమైన శాసనం పేరు

(A) వెలిచర్ల శాసనం (B) బెజవాడ శాసనం

(C) అద్దంకి శాసనం (D) అమరావతి శాసనం

(iv) ఎన్నో గొప్ప విశేషాలతో హైదరాబాదు రాజ్యము పునీతమై ఉన్నది. అన్న మహానీయుడు ఎవరు ?

(A) వెన్నెలకంటి సూరన (B) మల్లోజు

(C) శ్రీకృష్ణదేవరాయలు (D) ఆదిరాజు వీరభద్రరావు

(v) తమిళనాడులో ఉన్న తిరువన్నామలై శాసనంలో తెలంగాణ గురించి "దెలంగాణ్య" మని రాయించిందెవరు ?

(A) వెన్నెలకంటి సూరన (B) శ్రీకృష్ణదేవరాయలు

(C) ఆదిరాజు వీరభద్రరావు (D) ప్రతాపరుద్ర గణపతి

## విభాగం – 'బి'

2. క్రింద సూచించిన విధంగా పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి. **1 × 6 = 6**

కడప జిల్లా, జమ్మలమడుగు నివాసి గణేష్ ఓటు ప్రాధాన్యతను గూర్చి గుంటూరు జిల్లా, మంగళగిరిలో ఉన్న తనమిత్రుడు శ్రీనివాస్‌కు వ్రాసినట్లుగా లేఖ రాయండి.

3. క్రింది ప్రక్రియలలో ఒక దానికి (1) **100** పదాలలో జవాబు రాయండి. **1 × 5 = 5**

(i) **దినచర్య**

నీ పేరు శరత్ . నువ్వు జడ్చర్లలో నివసిస్తున్నావు. మీ ప్రాంతంలో అధికమైన ఎండల కారణంగా పశువులకు మేతలేక, ప్రజలు ఎండల వేడికి తట్టుకోలేక విలవిలలాడుచు బ్రతుకు భారాన్ని మోయలేకపోవుచున్నారు.

ఈ దీనస్థితిని చూచి నీలో కలిగిన భావాలను దినచర్య రూపంలో వ్రాయండి.

(ii) **వార్తా నివేదిక**

నీ పేరు మూర్తి. నీవు హైదరాబాద్‌లో నివసిస్తున్నావు. ఆగష్టు 26 వ తేదీన మదర్ థెరిసా పుట్టినరోజు సందర్భంగా మీ పాఠశాలలో అనాధాశ్రమంలో ఉన్న అనాధ బాలలకు సహాయార్థం విరాళాలు సేకరించి వారికి అందించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమీషనర్ ముఖ్య అతిథిగా వచ్చి మిమ్మల్ని అభినందించారు. ఈ విషయాన్ని కింద ఇచ్చిన పదాలను ఉపయోగించి, ఈనాడు తెలుగు దినపత్రికకు వార్తానివేదికను తయారు చేయండి.

**పదాలు**

నిధుల సేకరణ కార్యక్రమం – మదర్ థెరిసా పుట్టినరోజు – మిఠాయిలు – అనాధబాలలు – ముఖ్య అతిథి – మున్సిపల్ కమీషనర్ - 50 వేల రూపాయల చెక్కు ప్రదానం – ఉపాధ్యాయులు – తల్లిదండ్రులు – ప్రధానోపాధ్యాయుల ప్రశంసలు.

## విభాగం – 'సి'

4. సంధులకు చెందిన క్రింది ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) అయ్యదిటంకృతి – ఈ ఉదాహరణ ఏ సంధికి చెందింది,

(A) రుగాగమ సంధి (B) పడ్వాదుల సంధి

(C) పుంప్వాదేశ సంధి (D) గసడదవాదేశ సంధి

(ii) ఆగమం అనగా ..................

(A) ఒక అక్షరం స్థానంలో మరొక అక్షరం వచ్చుట

(B) రెండు అక్షరాలకు బదులుగా ఒకే అక్షరం వచ్చుట

(C) వర్ణాధిక్యత (D) వర్ణ శూన్యత

(iii) పేదాదులకాలు శబ్దము పరంబగునపుడు కర్మధారయము నందు రుగాగమంబగు – ఈ సూత్రానికి ఉదాహరణ

(A) పావురాలు (B) జవరాలు

(C) గోపురాలు (D) సంవత్సరాలు

(iv) ద్విరుక్త టకార సంధికి ఉదాహరణ ................

(A) కట్టెదురు (B) పుట్టినిల్లు

(C) అట్టడుగు (D) చిట్టచివర

5. ఛందస్సునకు సంబంధించిన క్రింది ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) ఘనుడా భూసురుడేగెనో నడుమ మార్గశ్రాంతుడ్రై చిక్కెనో – ఈ పద్యపాదం ఏ ఛందస్సుకు చెందినది ?

(A) ఉత్పలమాల (B) శార్దూలం

(C) మత్తేభం (D) చంపకమాల

(ii) పై పద్యపాదంనందు గల గణాలు .............

(A) మ, స, జ, స, త, త, గ (B) న, జ, భ, జ, జ, జ, ర

(C) స, భ, ర, న, మ, య, వ (D) భ, ర, న, భ, భ, ర, వ

(iii) భాస్కరా – ఈ పదంనందలి గణం ?

(A) రగణం (B) మగణం

(C) భగణం (D) నగణం

(iv) ఉత్పలమాల వృత్త పద్య పాదం నందు యతి స్థానం ఎన్నవ అక్షరం ?

(A) పదకొండవ అక్షరం (B) పదమూడవ అక్షరం

(C) పదవ అక్షరం (D) పదునాల్గవ అక్షరం

6. ఈ క్రింది సమాసాలకు చెందిన ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. $4 \times 1 = 4$

(i) సమాసమనగా ......................

(A) సమర్థవంతములగు పదములు ఏక పదమగుట

(B) రెండు పదాలను కలుపుట.

(C) రెండు పదాలను విడదీయుట.

(D) మూడు పదాలను కలపుట

(ii) “చక్రపాణి” – ఏ సమాసం ?

(A) ద్విగు సమాసం (B) ద్వంద్వ సమాసం

(C) బహువ్రీహి సమాసం (D) రూపక సమాసం

(iii) నాలుగు మఖములు గలవాడు. సమాసంచేస్తే ................

(A) నాలుగు ముఖములు (B) చతుర్ముఖుడు

(C) చాతుర్ముఖము (D) చతుర్ముఖము

(iv) ఆశాపాశం – ఏ సమాసం ?

(A) ద్విగు సమాసం (B) బహువ్రీహి సమాసం

(C) రూపక సమాసం (D) ద్వంద్వ సమాసం

7. ఈ క్రింది అలంకార ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించి రాయండి. **4 × 1 = 4**

(i) క్రమాలంకారానికి ఉదాహరణ ?

(A) అమల మోము పున్నమి నాటి చంద్రబింబాన్ని తలపించే విధముగా ఉంది.

(B) హిమాలయ పర్వత శిఖరములు అంబరమును చుంబించు చున్నవి.

(C) రామ లక్ష్మ ణుల వివాహం సీతా ఊర్మిలలతో అంగరంగ వైభవంగా జరిగింది.

(D) అంజనేయుడు సముద్రాన్ని దాటెను. మహాత్ములకు సాధ్యం కానిది లేదు.

(ii) అతిశయోక్తి అలంకారలక్షణం ............

(A) ఉపమానోపమేయాలకు భేదంలేదని చెప్పుట.

(B) ఉపమానోపమేయాలకు సాదృశ్యం చెప్పుట.

(C) ఉన్న విషయాన్ని ఎక్కువ చేసి చెప్పుట.

(D) ఉపమేయాన్నే ఉపమానంగా ఊహించుట.

(iii) అర్థాంతరన్యాసాలంకార లక్షణం ..................

(A) ఉపమానోపమేయాలకు సామ్యాన్ని చెప్పుట.

(B) ఉన్న విషయాన్ని ఎక్కువ చేసి చెప్పుట.

(C) సామాన్యాన్ని విశేషం చేతగాని, విశేషాన్ని సామాన్యం చేతగాని సమర్థించుట.

(D) క్రమాన్ని అనుసరించి అన్వయం చేకూర్చుట.

(iv) సీత శ్రీరాముని తలపై పోసిన తలంబ్రాలు ఇంద్ర నీల మణుల చందం లాగ అలరారుచున్నవి.

ఈ వాక్యంలో గల అలంకారం ?

(A) ఉపమాలంకారం (B) క్రమాలంకారం

(C) అతిశయోక్తి అలంకారం (D) అర్థాంతరన్యాసాలంకారం

8. ఈ క్రింది వానికి **పర్యాయపదాలు గుర్తించి జవాబు పత్రంలో రాయండి.** **2 × 1 = 2**

(i) కృపాణం

(A) సుత్తి, సమ్మెట (B) భక్తి, విరాళి

(C) కత్తి, అసి (D) ముక్తి, మోక్షం

(ii) విషాదం

(A) ఆనందం, సంతోషం (B) స్వర్ణం, పసిడి

(C) పొగడ్త, స్తోత్రం (D) ఖేదం, కసబు

9. ఈ క్రింది జాతీయాలకు అర్థాలను గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2 × 1 = 2**

(i) "ప్రారంభం చేయు" అనే అర్థంలో ఈ జాతీయాన్ని ప్రయోగిస్తారు.

(A) విడిచి పెట్టు (B) పంగనామాలు పెట్టు

(C) అంకురార్పణ చేయు (D) తిలోదకములిచ్చు

(ii) "నల్లేరుపై బండి నడక" – ఈ జాతీయాన్ని ఈ అర్థంలో ప్రయోగిస్తారు

(A) నడక రానిది (B) మిక్కిలి కష్టము

(C) మిక్కిలి సులువైనది (D) నల్లేరుపై బండి వలె వెళ్ళుట

10. ఈ క్రింది సామెతలకు సమాధానాలు గుర్తించి రాయండి. **2 × 1 = 2**

(i) "అంబలి తాగేవాడికి మీసాలెత్తే వాడొకడు". ఈ సామెతను ఏ అర్థంలో వాడుతారు

(A) పేదవాడు కాబట్టి గొప్పలకు పోలేడు.

(B) తన పరిస్థితి బాగాఉన్నప్పుడు మాత్రమేగొప్పలకు పోతాడు

(C) దారిద్ర్యమును అనుభవిస్తున్నాఆడంబరాలకు పోతున్నప్పుడు.

(D) భారమైన జీవితం గడుపుతున్నప్పుడు.

(ii) "ఇంట్లో దరిద్రుడు. బయట విలాసవంతుని లాగ ఫోజులు." ఈ అర్థంలో ఏ సామెతను ప్రయోగిస్తారు.

(A) కాకిపిల్ల కాకికి ముద్దు

(B) మింగ మెతుకులేదు – మీసాలకు సంపెంగ నూనె.

(C) ఇల్లలుకగానే పండుగకాదు

(D) ఇంటిగుట్టు లంకకు చేటు

11. ఈ క్రింది ప్రక్రియలను గుర్తించి జవాబు పత్రంలో రాయండి. **2 × 1 = 2**

(i) గోలకొండ – పాఠం ఏ ప్రక్రియకు చెందినది ?

(A) వచన కవిత (B) కథానిక

(C) భాషా వ్యాసం (D) చారిత్రక వ్యాసం

(ii) లక్ష్యసిద్ధి – పాఠ్యాంశం ఏ ప్రక్రియకు చెందినది ?

(A) కావ్యం (B) సంపాదకీయం

(C) శతకం (D) పురాణం

12. క్రింది పరిచిత గద్య పద్యాంశాలలో ఒక దానిని ఎన్నుకొని చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించి రాయండి. **5 × 1 = 5**

(A) కనీస అవసరాలు తీరడం, గౌరవప్రదంగా బ్రతకడం ప్రజల ప్రాథమిక హక్కు, స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశాబ్దాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యేవి. పరాయి పాలనలో నిధుల మళ్ళింపు, పాలనాపరమైన వివక్ష వల్ల అవి తెలంగాణకు అందలేదు. అందువల్ల మూడు తరాల అణచివేతలో మగ్గిన సమాజాన్ని మళ్ళీ సంక్షేమ పథకాల రూపంలో ఆదుకోవడం తప్పనిసరి.

తెలంగాణకు నీటి పారుదల రంగంలో జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దడం ఒక బృహత్కార్యం. పరిపాలనారంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టడం కూడా అవసరమే. తెలంగాణ ఒకప్పుడు దేశంగా ఉండేది. స్వీయ పరిపాలన మనకు కొత్తగాదు. అపారమైన వనరులు ఉన్నాయి. ప్రజలు కష్టించే తత్వం కలవారు. బుద్ధి బలానికి కొదవలేదు. ఇందుకు తోడు మూడు తరాల పాటు స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడిన జాతికి వాటి విలువ తెలిసి ఉంటుంది. అందువల్ల తెలంగాణ భవిష్యత్తుపై సందేహానికి తావు లేదు. స్వతంత్ర తెలంగాణ అభివృద్ధి బాటలో పయనిస్తుంది. ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుంది.

ప్రశ్నలు :

(i) ఎప్పుడు తెలంగాణకు సంక్షేమ పథకాలు అందలేదు ?

(A) పరాయి పాలనలో నిధుల మళ్ళింపు వల్ల

(B) పాలనాపరమైన ఆర్థిక సమస్య వల్ల

(C) వనరుల కొదవ వల్ల

(D) గౌరవప్రదంగా బ్రతకకపోవడం వల్ల

(ii) తెలంగాణ సమాజాన్ని ఎలా ఆదుకోవాలి ?

(A) పరాయి పాలనతో

(B) సంక్షేమ పథకాల రూపంలో

(C) నిధులు మళ్ళింపుతో

(D) సంస్కరణలు ప్రవేశపెట్టక పోవడంతో

(iii) తెలంగాణ పరిపాలనా రంగంలో ఏది అవసరం ?

(A) భవిష్యత్తుపై సందేహాలు లేకుండడం (B) ప్రజలను ఆదుకోవడం

(C) సంస్కరణలు ప్రవేశపెట్టడం (D) పాలనా పరమైన వివక్ష

(iv) తెలంగాణ జాతి ఎటువంటిది ?

(A) స్వేచ్ఛా స్వాతంత్ర్యాల విలువ తెలిసినది

(B) అణచివేత తెలియనిది

(C) స్వేచ్ఛా స్వాతంత్ర్యాల విలువ తెలియనిది

(D) పర రాష్ట్రం కోసం పోరాడినది

(v) కనీస అవసరాలు తీరడం, గౌరవప్రదంగా బ్రతకడం అనేది ఏ విధమైన హక్కు ?

(A) అప్రాథమిక హక్కు (B) ప్రాథమిక హక్కు

(C) నైతిక హక్కు (D) న్యాయపరమైన హక్కు

**లేదా (OR)**

(B) హరిదాసులను నిందలాడకుండినఁ జాలుఁ

సకల గ్రంథమ్ములు చదివినట్లు

భిక్షమియ్యంగఁ దప్పింపకుండినఁ జాలుఁ

జేముట్టి దానంబు చేసినట్లు

మించి సజ్జనుల వంచింపకుండినఁ జాలుఁ

నింపుగా బహుమాన మిచ్చినట్లు

దేవాగ్రహారముల్ దీయకుండినఁ జాలుఁ

గనకకంబపుగుళ్ళు గట్టినట్లు

ఒకరి వర్షాశనము ముంచకున్నఁ జాలుఁ

బేరు కీర్తిగ సత్రముల్ పెట్టినట్లు

భూషణవికాస ! శ్రీధర్మపురి నివాస !

దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

**ప్రశ్నలు :**

(i) ఎవరిని నింద చేయకూడదు ?

(A) మంచివారిని (B) విరోధులను

(C) హరిదాసులను (D) ధర్మపురిని

(ii) చేతినిండా దానము చేసినట్లు ఎప్పుడగును ?

(A) దానము చేసే వారిని నిలుపు చేయడం

(B) భిక్షమిచ్చే వారిని ఆపకుండా ఉండడం

(C) భిక్షమిచ్చే వారిని ఎక్కువగా ఇమ్మని చెప్పడం

(D) చేతినిండా దానము చేయడం

(iii) బహుమాన మిచ్చినట్లు ఏమి చేస్తే అవుతుంది ?

(A) సజ్జనుల వంచించ కుండా ఉంటే (B) బహుమానాలు ఇస్తే

(C) దుర్మార్గులను శిక్షిస్తే (D) దయకలిగి ఉంటే

(iv) అశనము అనగా ............ అని అర్థం ?

(A) ఆశ (B) దిక్కు

(C) ఆసనం (D) ఆహారం

(v) శ్రీ ధర్మపురి నివాస అని ఎవరికి పేరు ?

(A) బ్రహ్మ (B) మహేశ్వరుడు

(C) నరసింహ (D) శ్రీరామ

## విభాగం – 'డి'

13. క్రింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి** సంగ్రహంగా సమాధానాలు రాయండి. **2 × 2 = 4**

(i) దానశీలము పాఠ్యభాగ కవిని గురించి రాయండి ?

(ii) భిక్ష పాఠం ఆధారంగా వ్యాసుడు ప్రవర్తించిన తీరుపై మీ అభిప్రాయం రాయండి.

(iii) త్యాగి లక్షణాలెట్లా ఉంటాయి.

(iv) మహానగరాల రోడ్లకి మరణం నాలుగు వైపులు అని కవి అనడంలోని ఔచిత్యమేమి ?

14. క్రింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి** సంగ్రహంగా సమాధానాలు రాయండి. **2 × 2 = 4**

(i) మనుమరాలి మాటవిని సదాశివగారు ఎందుకు అబ్బురపడ్డారు ?

(ii) తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో మీరు ఎట్లాంటి పాత్ర పోషిస్తారు ?

(iii) ఈనాడు పట్టణాలలో జనాభా అధికమవడం వలన కలిగే ఇబ్బందులు ఏమిటి ?

15. క్రింది ప్రశ్నలలో ఏదేని **ఒకదానికి** విపులంగా సమాధానం రాయండి. **1 × 4 = 4**

(i) కోపంవల్ల కలిగే దుష్పరిణామాలను గురించి రాయండి.

(ii) శతక పద్యాలలోని నీతులు నిత్య జీవితంలో ఎట్లా ఉపయోగపడతాయో విశ్లేషించి రాయండి.

16. క్రింది ప్రశ్నలలో ఏదేని **ఒకదానికి** విపులంగా సమాధానం రాయండి. **1 × 4 = 4**

(i) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును జాతి చరిత్రలో ఒక అద్భుతమైన ఘట్టంగా ఎందుకు అనుకుంటున్నారు ?

(ii) గోలకొండ పట్టణము విశిష్టతను తెలుపండి.

17. క్రింది పద్యాలలో ఏదేని **ఒకదానికి** అన్వయక్రమంతో ప్రతిపదార్థం రాయండి. **1 × 6 = 6**

(i) వేదపురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము

త్తైదువ కాశికానగర హాటకపీఠ శిఖాధిరూఢ య

య్యాదిమ శక్తి, సంయమివరా ! యిటు రమ్మని పిల్చె హస్తసం

జ్ఞాదరలీల రత్న ఖచితాభరణంబులు ఘల్లు ఘల్లనన్

(ii) కులమున్ రాజ్యముఁ దేజమున్ నిలుపు మీ కుబ్జుండు విశ్వంభరుం

డలఁతిం బోఁడు త్రివిక్రమ స్ఫురణవాఁడై నిండు బ్రహ్మాండముం

గలఁడే మాన్ప నొకండు ? నా పలుకు లాకర్ణింపు కర్ణంబులన్

వలదీ దానము గీనముం ; బనుపుమా వర్ణిన్ వదాన్యోత్తమా !

18. క్రింది ప్రశ్నలలో ఏవేని **రెండింటికి** విపులంగా సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(i) రామాయణం ఆధారంగా గురుశిష్యుల సంబంధాన్ని వివరించిండి.

(ii) హనుమంతుడు శ్రీరాముని గుణగణాలను సీతాదేవికి నివేదించిన విధానాన్ని రాయండి.

(iii) కైక పాత్ర స్వభావాన్ని చిత్రించండి.

(iv) రామ సుగ్రీవుల మైత్రిని గురించి రాయండి.